# ఊహకందని నిజాలు



గార్డుచూపిన పచ్చలైటుచూసి, తన కర్తవ్యాన్ని గుర్తింపజేస్తున్నట్లుగా రైలు ఇంజను ఒకసారి గర్జించింది. అప్పుడే టిక్కెట్టు తీసుకొని ప్లాట్‌ఫారం మీదకు వచ్చిన నేను అదరా బాదరా అందుబాటులో ఉన్న సెకండ్ క్లాసు కంపార్టుమెంటు ఎక్కాను.

కంపార్టుమెంటంతా ఖాళీగా ఉంది. ఒక మూలమాత్రం ఒక వయసుమళ్ళిన విధవావిడ తన సరంజామాతోసహా ఒక బెర్తును ఆక్రమించుకొంది. స్థిమితంగా నేను కూడా ఒక బెర్తుమీద నడుం వాల్చాను. బండి నెమ్మదిగా కదిలి వేగాన్ని అందుకుంది. వాచీవంక చూశాను. పది గంటలకు పది నిమిషాలు తక్కువగా ఉంది. చిన్నగా నవ్వుకున్నాను, గంటన్నర లేటుగా వచ్చినా, నాకోసం బండి వేచివుండటం. ఇంతలో రైళ్ళ రాకపోకలమీద రేడియో సంభాషణలో ప్రశ్నకు జవాబిస్తూ— ఎవరో ఆఫీసరు— ఒక చిన్న మాట జ్ఞాపకం వచ్చింది. కాని రైళ్ళు లేటుగా రావటం జరగకుండావుంటే నాలాంటివాళ్ళు స్థిమితంగా ప్రయాణం చేయగలుగుతున్నారన్నమాట మాత్రం నిజం.

బయట ప్రకాశవంతంగా ఉంది. చల్లనిగాలి రివ్వున వీస్తున్నది. సిగరెట్టు ఒకటి వెలిగించాను.

ఈ ప్రయాణం నాకు అయిష్టంగానే జరిగిందని చెప్పాలి. నాకు చిన్నప్పటినుండి ఒక మొండి పట్టుదల ఉండేది. ఏదన్నా చేయమన్నా, ఎక్కడికన్నా వెళ్ళమన్నా నాయిష్టం లేకపోతే చచ్చినా చేసేవాణ్ణికాను. అందుకే నాయనమ్మ నన్ను 'జగమొండి' అని ముద్దుగా పిలిచినట్లు జ్ఞాపకం. కాని ఎంతజగమొండినైనా నా పట్టుదలలను నాన్నగారి విషయంలో మాత్రం ఉపసంహరించుకోవలసి వచ్చేది. నాన్నగారికి ఎదురు చెప్పటం అటుంచి, వారికి ఎదుటపడి జవాబు చెప్పటానికే ధైర్యం

ప్రేమించడం సులభం. ప్రేమ పొందడం ఒక అదృష్టం. అదృష్టాన్ని కాలదన్నే అవివేకులు పలువురు. ఇంతా జరిగినా మనిషి క్రుంగిపోడు. తనకు ఇంకా ఒకరి హృదయంలో స్థానం ఉన్నదన్న భావం అతని అహాన్ని సంతృప్తి పరచగలుగుతుంది, అవతలివారు తనవారు కాకపోయినా. అదే తనది అనుకొన్న వ్యక్తి విషయంలోనూ జరిగితే?

# ఊహకందని నిజాలు

చాలేదికాదు. మళ్ళీ ఈ రోజున నా పట్టుదలను శ్రీమతి విషయంలో కూడా ఉపసంహరించుకొని ఈ ప్రయాణం చేయవలసి వచ్చింది.

నా శ్రీమతి కొముద్దుచెల్లెలుంది. కాలేజీ చదువు వెలగబెడుతున్నది. అమాంతంగా కాలేజీలోని ఒక హీరోను ప్రేమించింది. మా శ్రీమతి అంటుంది— ఆ హీరోయేముందు తన చెల్లెలిని ప్రేమించాడని. ఎవరిని ఎవరు ముందు ప్రేమించారో మనకనవసరం. ఇద్దరూ పరస్పరం ప్రేమించుకున్నారు. పెళ్ళికి కూడా నిశ్చయించుకున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ అసలు వచ్చిన చిక్కేమిటంటే ఆ హీరో అన్యకులస్థుడు. పైగా తండ్రి అంటే కడుభయస్థుడు. కాలేజీలో అయితే హీరోగానీ, ఇంట్లోమాత్రం బాలకుడు. అతడు సెలవలకు ఇంటికి వెళ్తూ పెళ్ళి రాయబారానికి, తన తండ్రిని ఒప్పించడానికి వాళ్ళ పెద్దవాళ్ళ నెవరినన్నా పంపమని శ్రీమతి చెల్లెలుగారికి చెప్పిన ఉపాయానికి పర్యవసానమే నా ప్రయాణం. ఏది ఏమైనప్పటికీ నాకీ రాయబారంమాత్రం ఇష్టంలేదు. శ్రీమతి పోరువల్ల ప్రయాణం మాత్రం చేయకతప్పలేదు.

నా కసలు ఇటువంటి కథలంటేనే ఇష్టం ఉండదు. ప్రేమా, గీమా, ఆదర్శాలూ, కులాంతర వివాహాలూ అన్నా అంతగా నేను ఇష్టపడను. కానీ నేటి యువతీయువకులలో ఎవరినోట నుండి విన్నా ఈ పదాలే తప్ప వేరొకటి వినిపించదు. ఇవి నిజంగా జరిగేవా, పెట్టేవా— అనుకోవటంవరకే గానీ? అయినా వీళ్ళు కాలేజీకి వెళ్ళి బుద్ధిగా చదువుకోక ఈ ప్రేమలెందుకు, ఆదర్శాలెందుకు? పెద్దలు కుదిర్చినవారిని బుద్ధిగా చేసుకోక, ఈ కులాంతర వివాహాలెందుకు? అందుకే అసలు ఆడపిల్లలకు విద్య అనవసరం అన్నారు. నన్నడిగితేమాత్రం ఆడ పిల్లలకు ఏదో అక్షరజ్ఞానం అబ్బేదాకా విద్య చెప్పించి, ఆ తర్వాత ఏ అయ్య చేతిలోనో పెట్టడం మంచిది. లేకపోతే వీళ్ళు కాలేజీకి వెళ్ళి, నాలాంటివాళ్ళకు ఇలా ఇబ్బందులు తెస్తూ ఉంటారు.

ఆలోచిస్తూ ఉండగానే బండి ఒక స్టేషన్‌లో ఆగింది. ఇంతలో కంపార్టుమెంటులో ఉన్న విధవావిడ "ఇది ఏ స్టేషను, బాబూ" అని అడిగింది. "బిట్రగుంట" అని చెప్పాను. ఆవిడ ఒక్కసారిగా ఉలిక్కిపడి, గబగబా సామాను సర్దుకొని బండిదిగి వెళ్ళిపోయింది. ఇక కంపార్టుమెంటులో నే నొక్కడినే మిగిలాను. ఏంతోచక ఏదో పత్రిక తీసి చదువుతున్నాను. ఇంతలో ఒక కుర్రవాడితో ఒక స్త్రీ వచ్చి నే నున్న కంపార్టుమెంటులోకి ఎక్కింది.

ఎదురుగా కూర్చున్న ఆమెవంక పరీక్షగా చూశాను. ఆమెకూడా నావంక పరిశీలనగా చూస్తున్నది. లైటు కాంతిలో మెరుస్తున్న ఆమె ముఖం నా మదిలో ఎక్కడో మెదిలింది. 'అవును. సందేహం లేదు. అరుణే' ఒక్కసారిగా హృదయం ఎందుకో వేగంగా కొట్టుకుంది. 'అబ్బ! అరుణ ఎంతమారిపోయింది! అయినా ఆనాటి అందం వన్నె తగ్గలేదు.'

ఆమె పెదవులు నెమ్మదిగా కదిలాయి. "నేను జ్ఞాపకం ఉన్నానా, వేణూ" అన్న ఆమెమాటమాత్రం నాకు గంభీరంగానే వినిపించింది. ఆమె కనిపించిందన్న సంతోషంతోనో, భయంతోనో స్థాణువునైన నన్ను ఆమె మాట మేల్కొలిపినట్టయింది. వెనువెంటనే గతంలో "నేను జ్ఞాపకం ఉంటానా, వేణూ" అని నవ్వుతూ నేను బెనారస్ వెళ్ళేటప్పుడు వీడ్కోలిచ్చిన ఆమె చిలిపిముఖం నా హృదయంలో తళుక్కున మెరిసి మాయమయింది. ఒకసారి తలవంచుకొని మళ్ళీ ఎత్తాను. ఆమె నిశ్చలంగా ఉంది. ముఖంలో ఎటువంటి భావమూ చూడలేకపోయాను.

"నిన్నంత సులభంగా మరిచిపోగలనా, అరుణా" అన్నాను గొంతు పెగల్చుకొని, కొంత ప్రయత్నంమీద.

ఆమె ముత్యాల పలువరసలో ఒక చిరునవ్వు చూడగలిగాను. కానీ అందులో ఎక్కువగా విషాదమే మిళితమై ఉన్నట్లనిపించింది నాకు.

"పిల్ల లెంతమంది?" ఆమె మళ్ళీ అడిగింది.

"ముగ్గు రాడపిల్లలు" అన్నాను.

"అబద్ధాలాడితే ఆడపిల్లలు" అని మళ్ళీ నవ్వింది. ఆనవ్వు నాహృదయంలో కలుక్కుమంది. పైకిమాత్రం తెచ్చిపెట్టుకున్న నవ్వు నవ్వాను.

తన కెంతమంది పిల్లలో అడిగాను. "ఒక్కడే" అంటూ తన పక్కన ఉన్న కుర్రవాడిని

సి హెచ్. పిచ్చేశ్వరరావు

చూపించింది. పచ్చి దృఢంగా, ఎర్రగా ఉన్నాడు.

"మీ వారిదేం ఉద్యోగం?"

"లేదు—ఇంజనీరింగ్ షాపు."

"ఎక్కడ?"

"గూడూరులో" అంది. పే రడిగాను. "కృష్ణమూర్తి" అంది. తర్వాత "ఎక్కడికి వెళ్తున్నా"వనిఅడిగింది. "మద్రా"సనిచెప్పాను. ఆ తర్వాత కాసేపు ఇద్దరిమధ్యా నిశ్శబ్దం ఆవరించింది. మా సంభాషణ ఏమిటో అర్థంకాక కాసేపు అయోమయంగాచూసి నెమ్మదిగా నిద్రపోయాడు అరుణబాబు. అరుణవంక చూశాను. నిర్మలంగా ఉంది కానీ, ఇదివరకటి ఉత్సాహం అరుణలో చూడలేకపోయాను.

నిజంగా అరుణకు నేను చాల అన్యాయం చేశాను. అరుణ మా ఇంటిముందర డాబాలో ఉండేది. కాలేజీలో నాతోపాటు చదివింది. కాలేజీలోనే పరిచయం అయింది. ఆ పరిచయం అతి సన్నిహితంగామారి, ప్రేమగా రూపొందింది. అరుణకు లేనిపోని ఆశలు కల్పించాను. భవిష్యత్తును ఆశాజనకంగా నిర్వచించాను. అరుణతో—నాకు కులంతో సంబంధంలేదనీ, పెళ్ళి చేసుకోవటానికి నాకు అభ్యంతరం లేదనీ చెప్పాను. చివరకు అరుణ తన సమ్మతిని వెల్లడించింది. వెంటనే నేను పై చదువుకు బెనారసు వెళ్ళివచ్చాను. ఆ తర్వాత అరుణ ప్రోద్బలం మీద నాన్నగారితో మా ప్రేమ విషయం వెల్లడించాను.

అదే మొట్టమొదటిసారిగా నాన్నగారికి ఎదురుపడి సంప్రదించడం. ఆయన నా విషయం తాపీగావిని, ఇట్లా అన్నారు: "నాయనా, వేణూ, నీ విప్పుడు పెద్దవాడివయ్యావు. నీ నిర్ణయాలు నువ్వే స్వతంత్రంగా చేసుకోగలుగుతున్నావు. నీ తర్వాత ఇద్దరాడపిల్లలున్నారు. వాళ్ళను దేశంపాలుచేసి నీ తల్లి తండ్రులను నీవు స్వయంగా చంపి నీ కోరిక తీర్చుకో." అంతే. వంచిన తల ఎత్తలేకపోయాను. నెమ్మదిగా "అదేమిటి, నాన్నగారూ?" అన్నాను. వారు ఒక్కసారిగా ఎగిరిపడి, "ఏమీ తెలియనట్లు అడుగుతావేరా, భ్రష్టుడా? నీకింతకాలం కష్టపడి చదువు చెప్పించింది— ఆ కులం తక్కువ పిల్లని పెళ్ళి చేసుకొని వంశగౌరవాన్ని మంటగలిపి తోడబుట్టిన వారిని అల్లరిపాలు చేయటానికేనటరా?" అని గట్టిగా కేకలేశారు. అమ్మకూడా బతిమాలింది. కానీ నేను నా వాదాన్ని కొంత కాలం సాగించాను. ఆఖరికి తలిదండ్రుల కన్నీటి క్షోభను చూడలేక, చూస్తూ చూస్తూ చెల్లెళ్ళకు అన్యాయం చేయలేక నాన్నగారు నిశ్చయించిన వివాహానికి తలవంచాను. దానితో రాధకు, నాకు వివాహం జరిగిపోయింది. వివాహం జరిగిన కొద్ది రోజులకే అరుణ తన కుటుంబం తోసహా ఎక్కడికో వెళ్ళిపోయింది. కొంత

STATE CENTRAL LIBRARY

కాలం బాధపడ్డమాటమాత్రం నిజం. తరువాత నెమ్మదిగా మరిచిపోయాను. మళ్ళీ ఇన్నాళ్ళకు అరుణను ఇప్పుడు చూడగలిగాను.

ఉన్నట్టుండి, "అరుణా, నేనొకటి అడుగుతాను, నిజం చెబుతావా" అన్నాను.

ఏమిటన్నట్లు నావంక చూసింది.

"నే నెప్పుడైనా నీకు జ్ఞాపకం వస్తానా, అరుణా?" అన్నాను.

ఆమె ముఖం గంభీరంగా మారింది.

"వేణూ! స్త్రీ హృదయంలో ఒకే ఒక ప్రతిబింబం ముద్రపడుతుంది. అంతే. అది ఎన్నటికీ చెరగదు. పరిస్థితుల ప్రాబల్యంవల్ల మరొక ప్రతిబింబం ఆ హృదయాన్ని ఆక్రమించవచ్చుగానీ అదిమిథ్యాబింబంమాత్రమే. ఇప్పుడిక నిన్ను మరిచిపోవటం ఎంత సత్యదూరమో నీకు తెలిసింది కదూ? ఏదో విషయంలో, ఎప్పుడో ఒకప్పుడు నీవు నామదిలో మెదులుతావు, వేణూ" అంది. ఒక్కసారిగా నా హృదయం గర్వంతో ఊగిసలాడింది. నాలో నేను ఒకసారి మాత్రం బయటకు కనపడకుండా నవ్వుకున్నాను.

అరుణ తనబాబు వంక చూస్తూ, "వేణూ, బాబులో నీ పోలికలున్నాయి కదూ?" అంది.

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను.

"అది ఎట్లా?" అన్నాను. అప్పుడుమాత్రం కొద్దిగా ఖంగారు పడ్డమాట నిజం. అరుణ ఒకసారి నెమ్మదిగా నవ్వి అంది. "నేను నీమీద ఏ అభాండంవేయటంలేదులే. మనిద్దరిమధ్య స్నేహం ఎటువంటి అపవిత్రతకు దారి తీయలేదు. అదే నీవు నాకు చేసిన ఉపకారం. కానీ స్త్రీ తన హృదయంలో ముద్రించుకున్న రూపమే శిశువుకు వస్తుందని కొందరి వాదన" అంది.

అప్పుడొకసారి హృదయ పూర్వకంగా నవ్వుకున్నాను. ఆ నవ్వులో ఎక్కువపాలు గర్వాన్ని కూడా నేను గమనించకపోలేదు.

"అయితే ఆఖరుసారిగా ఒకటి అడుగుతాను చెప్పు, అరుణా" అన్నాను. ఏమిటన్నట్లు వంచుకున్న తలను ఎత్తి నావంక చూసింది.

"నామీద నీ అభిప్రాయం ఏమిటి? మొహమాటంలేకుండా నిజం చెప్పు" అన్నాను.

ఈసారామె నిండుగా నవ్వింది. "నీమీద నాకు చెప్పుకోతగ్గ ప్రత్యేకాభిప్రాయం ఏమీ లేదుకానీ నీవు స్ఫురణకు వచ్చినప్పుడల్లా 'మనం ఆదర్శాలను గురించి ఆలోచించేటంత వరకు పెరిగాంకానీ, వాటిని ఆచరించేటంత వరకు కాదు' అని ఏదో నవలలో ఒక రచయిత్రి అన్న నగ్నసత్యం జ్ఞాపకం వస్తుంది" అంది.

లాగి ఛెళ్ళున చెంపదెబ్బ కొట్టినట్లయింది. బండి ఆగింది. గూడూరు వచ్చింది.

"ఎప్పుడైనా గూడూరు వస్తే మా ఇంటికి రా" అని అడ్రసు ఇచ్చి బాబుతో బండి దిగి వెళ్ళిపోయింది. ఆమెవైపే చూస్తూ



వాసంతిక

చిత్రం—అహూర్య (గుంటూరు-2)

తలుపుదగ్గరే నిలబడిపోయాను. కాస్సేపటికి బండి కుదుపుతో ఇహలోకానికి వచ్చి బెర్తు మీద కూలబడ్డాను.

మద్రాసు వెళ్ళిన పని దిగ్విజయంగా జరిగింది. కొద్ది శ్రమతోనే రాధపెళ్ళిలు పెళ్ళికి హీరో తలిదండ్రులను ఒప్పించగలిగాను. వెంటనే ఇరువైపులా సంప్రదింపులూ జరిగి, పెళ్ళి ముహూర్తం నిశ్చయం అయింది. పెళ్ళి పెట్టానికి పది రోజులు ముందుగానే రథ సంతోషంతో తన పుట్టింటికి వెళ్ళిపోయింది. ఇంట్లో ఒంటరిగాడి నయ్యాను.

బాధాబాధలతో ఏకాంతం ఒకటైనా భరించే నాకు ఒక్కసారిగా ఒంటరితనం ఏర్పడేసరికి పిచ్చెక్కినట్లయింది. హోటలు తిండిలో మొఖం మొత్తి, రానున్నా నుసుస్తుందని స్వయంగా వంట వండ నిశ్చయించాను. కాని స్వయంపాకంతో అసలు పరిచయం లేని నాక వంట ఒక సమస్య అయింది. వెంటనే

# ఊహకందని నిజాలు

శ్రీమతి పుట్టింటినుండి వచ్చేటప్పుడు ఒక ప్రెజెంటేషనుగా స్వయంపాక గ్రంథం తెచ్చుకున్నట్లు జ్ఞాపకం వచ్చింది. వెంటనే రాధ పుస్తకాల బీరువా వద్దకు వెళ్ళాను. రాధ ఉత్త పుస్తకాలపురుగు. ఎప్పుడూ ఏదో ఒక నవల చదువుతూనే ఉండేది. నాకు నవలలంటే ఒకే చిరాకు. పత్రికలు చూడటం తప్ప నవలలజోలికి పోయేవాడినికాను.


బీరువా తెరిచాను. బీరువానిండా పుస్తకాలున్నాయి. ఎప్పుడూ ఈ బీరువాయే తెరవని నాకు ఇన్ని పుస్తకాలలో వంటల పుస్తకం ఎక్కడ ఉందో అర్థం కాలేదు. మొత్తం పుస్తకాలన్నీ ఒక్కొక్కటి తీసి వెదుకుతున్నాను. బీరువాలో పుస్తకాల వెనక కొన్ని పాత డైరీలు కనపడ్డాయి. తప్పు అని హృదయం ఘోషిస్తున్నా చేతులు మాత్రం ముందుకు సాగాయి. నెమ్మదిగా డైరీ ఒకటి తెరిచి చదవసాగాను. అలా ఎన్ని పేజీలు చదివానో జ్ఞాపకం లేదు. ముఖంనిండా చెమట పట్టింది. కోపంతో నా ఉచ్ఛ్వాసనిశ్వాసాలు నాకే తీవ్రంగా వినిపించాయి. గుండె వేగంగా కొట్టుకుంది. రాధ ప్రేమించిన ఈ కృష్ణమూర్తి ఎవరు? శ్రీమతి కూడా ఒకరికి హృదయం అర్పించి నన్ను పెళ్ళిచేసుకుందా? రాధ పెళ్ళికిముందు తన ప్రేమను గూర్చి డైరీలో వ్రాసుకున్న విషయాలు చదువుతుంటే హృదయాన్ని ఎవరో పట్టి బలవంతంగా పిండుతున్నట్లుయుంది. కోపంతో పళ్ళు పటపటలాడించాను. నాలిక చురుక్కుమంది.


ఒక్కసారి అరుణభర్త కృష్ణమూర్తి జ్ఞాపకం వచ్చాడు. గుండె వేగంగా కొట్టుకుంది. గబగబా పేజీలు తిరగవేశాను. అవును. ఈ కృష్ణమూర్తిది కూడా ఇంజనీరింగు షాపే. రాధ ఊరు కూడా గూడూరే. సందేహం లేదు. ఆ కృష్ణమూర్తి, ఈ కృష్ణమూర్తి ఒక్కరే అని హృదయం ఎందుకో వెక్కి వెక్కి పలికింది. ఒక్కసారిగా స్తంభించిపోయాను. అరుణకు నేను చేసిన అన్యాయమే నాకూ జరిగింది. చాలాకాలానికి భగవంతుడు జ్ఞాపకం వచ్చాడు. భగవంతుని లీలకు ఆశ్చర్యపోయాను. ఇంతలో 'స్త్రీ హృదయం ఒక్క ప్రతిబింబాన్ని మాత్రం స్వీకరించగల అద్దం' అని అరుణ అన్నమాట జ్ఞాపకంవచ్చి ఒక్కసారి కుర్చీలో కూలబడ్డాను. నిజంగా రాధ కూడా అరుణలాగా కృష్ణమూర్తిని మరిచిపోలేకపోతున్నదా? మరి ఇంతకాలం నాతో కాపరం పరిస్థితుల ప్రాబల్యమేనా? అన్న ప్రశ్నలు నా మెదడులో సుత్తిదెబ్బలలాగా గిర్రున తిరిగాయి. మెదడు మొద్దుబారిపోయింది. హృదయస్పందనం ఆగినట్లనిపించింది.

స్త్రీ ఒకేసారి సమర్పించుకుంటుంది. జీవితాంతం అతనిని మరిచిపోలేదు—అన్న అరుణ మాటలు గదిలో నలుమూలలా ప్రతిధ్వనించినట్లయింది. చెవులు మూసుకున్నాను. అప్పాగే అనాలోచితంగా తలపై కెత్తి పెళ్ళి నప్పుడు కలిసి దిగిన ఫోటో వంక చూశాను. ఒక్కసారిగా త్రుళ్ళిపడ్డాను. 'హృదయంలోని ప్రతిబింబమే శిశువుకు వస్తుంద'ని అరుణ అన్న మాట మదిలో పిడుగులా పడింది. ఒక్కసారిగా కంపించిపోయాను—పాపకు కృష్ణమూర్తి పోలికలు రాలేదుకదా? అని. వినురుగాలేచి ఫోటోవద్దకు వెళ్ళాను. మరొక్కసారి ఫోటోవంక పరీక్షగా చూశాను. కృష్ణమూర్తి పోలిక అని మదిలో మెదలగానే మేనంతా కంపరమెత్తింది. ఇల్లంతా కలయ తిరిగాను.

## సుదూర ప్రయాణం

చిత్రం—రెడ్నం తేజో సూర్యారావు (విజయనగరం—2)





ఉలిదెబ్బ దిని కఠిన శిలలు శిల్పములాయె!
ఏ బాధ లేకుండ నీ కొండ యేమాయె?

ఫోటో—డి. ఎస్. దాదా (మదికిపట్నం,

ఒకవేళ నిలబడలేకపోయాను. 'ఛా! నాకింత అన్యాయం చేస్తావని కలలో కూడా ఊహించ లేదు' అని నాలో నేను నిట్టూర్చాను. వెంటనే అరుణ జ్ఞాపకం వచ్చి, ఇక ఆ విషయం ఆలో చించటం మానుకున్నాను. కాని హృదయం మాత్రం నిబ్బరంగా ఉండలేకపోయింది. ఏదో తెలియని బాధ నా హృదయం చుట్టూ ఆక్రమించింది. వెంటనే డ్రస్ మార్చుకొని, ఇంటికి తాళంవేసి బయటికి వచ్చాను. రైలు స్టేషన్ వైపు కాళ్ళు సాగాయి. మద్రాసు వెళ్ళే రైలు సిద్ధంగా ఉంది. గూడూరుకు టిక్కెట్టు తీసుకొని బండి ఎక్కాను.

తెలతెలవారుతుండగా బండి గూడూరు చేరింది. అడ్రసు ప్రకారం అరుణ ఇంటికి వెళ్ళాను.

అరుణ నావంక విస్మయంగా చూసింది.

"నిన్నింత త్వరగా మళ్ళీ చూస్తానని అనుకోలేదు, రేణూ" అంటూ, నవ్వుతూ ఆహ్వానించింది.

నేనునవ్వుతెచ్చుకొని, "ఇక్కడకు పనిమీద వచ్చి, నిన్ను చూద్దామని వచ్చాను" అని అబద్ధం చెప్పాను. కూర్చున్నాను కాని నాకళ్ళు అరుణా ఎవరికోసమో ఇల్లంతా వెతుకుతున్నాయి.

"ఏమిటలా ఉన్నా"వని ప్రశ్నించిన అరుణకు "ప్రయాణం బడలిక" అనిచెప్పి తప్పుకున్నాను. కాస్సేపటికి అరుణ కాఫీ అందించింది. ఇక ఉండబట్టలేక అడిగేశాను—"నీభర్త లేరా" అని.

"లేరు. ఊరెళ్ళారు" అని చెప్పింది అరుణ. మళ్ళీ నాలో నిరాశ అలుముకుంది.

"ఏం?" అంది అరుణ.

"ఆఁ. ఏమీలేదు. ఇంతదూరంవచ్చి, నీ భర్తను చూడకుండా వెళ్తున్నానని!" అన్నాను.

> **గృహవైద్యం**
>
> డాక్టర్ శ్రీహరి చిరునామా తెలియపరచవలసినదని కోరుతూ పలువురు వ్రాస్తున్నారు ఆయన చిరునామా ఇది:
>
> డాక్టర్ శ్రీహరి
> C/o
> ఎడిటర్
> ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
> ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్
> మద్రాసు—2

ఆమె ఒకసారి చిన్నగానవ్వి, "అయితే ఆ పక్కగదిలో ఉన్నారు, చూపిస్తాను" అంటూ గదిలోకి దారితీసింది. ఆమెను అనుసరించి నేనూ ఆ గదిలోకి ప్రవేశించాను. గదిలో గోడమీద పెద్ద ఫోటో ఒకటి తగిలించివుంది. "ఇతనే నా భర్త" అని నాకు ఫోటోతో పరిచయం చేసింది. ఆఫోటో వంక ఆసక్తిగా చూశాను. మనిషి అందంగానే ఉన్నాడు. ఫోటో చూసిన తరువాత హృదయంలో ఏదో కొంతభారం తగ్గినట్లయింది. 'పాపం పోలికకు, కృష్ణమూర్తి పోలికకు సంబంధం లేదు' అని నాలోనేను ఒకసారి అనుకున్నాను.

అరుణ వంటంతా చేసినా తినక, పని వుందని చెప్పి బయలుదేరి వచ్చేశాను. గూడూరు బస్‌స్టాండుకు వచ్చాను. విజయవాడబస్సు సిద్ధంగా ఉంది. ఎక్కి కూర్చునేసరికి బస్సు కదిలింది.

ఒకసారి బయటకు చూసి అనుకున్నాను— 'నారాధ ఆత్మ నిగ్రహం కంది' అని. బస్సు వేగాన్ని అందుకుంది. ఒకసారి తేలికగా ఊపిరి పీల్చాను.

★